జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఖమ్మం

శుక్రవారం | 15 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 5



## ప్రశాంతమైన నగరంగా ఖమ్మం అభివృద్ధి ..

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- ఖమ్మం 36వ డివిజన్ లో స్టార్మ్ వాటర్ డ్రైన్, సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక ప్రశాంతమైన నగరంగా ఖమ్మంను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు

మిగతా 2 లో...






# వరదల్లో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా పటిష్ట చర్యలు

- మంత్రులు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,
- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు
- వరద సహాయక చర్యల కోసం జిల్లాలకు ముందస్తుగా కోటి రూపాయలు విడుదల
- భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రులు

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక వాతావరణ శాఖ సూచనల ప్రకారం రాష్ట్రంలో అల్పపీడనం వల్ల కురిసే భారి నుంచి అతి భారీ వర్షాల వల్ల ఎక్కడ ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు అన్నారు.మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి,మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై సీఎస్ కే. రామకృష్ణారావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రెండు రోజుల నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు రాష్ట్రంలోనే కొన్ని ప్రాంతాలలో కురుస్తున్నాయని అన్నారు.వాతావరణ శాఖ సూచనల ప్రకారం వరదల సమయంలో ఆస్తి, ప్రాణ నష్ట నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు.వరద పరిస్థితుల పై ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని, ప్రజలకు ఎక్కడ ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.వరద సహాయక చర్యలు చేపట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలకు ముందస్తుగా కోటి రూపాయల చొప్పున ప్రభుత్వం విడుదల చేసిందని, అవసరమైతే మరిన్ని నిధులు కూడా విడుదల చేస్తామని అన్నారు.వరదల వల్ల నష్టపోయిన

మిగతా 2 లో...




# విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించేలా ప్రభుత్వ పాఠశాలలు నడపాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- వారం రోజులలో రెండవ జత ఏకరూప దుస్తుల పంపిణీ వంద శాతం పూర్తి చేయాలి
- పాఠశాలలకు విద్యార్థుల హాజరు 90 శాతంకు పైగా ఉండాలి
- యూ.డి.ఐ.ఎస్.ఈ. పోర్టల్ వివరాలు 10 రోజులలో అప్ డేట్ చేయాలి
- ప్రణాళికాబద్ధంగా పీఎం శ్రీ నిధులు సద్వినియోగం చేసుకోవాలి
- ప్రతి నెలా 4వ శనివారం బ్యాగ్ లెస్ డే నిర్వహించాలి
- విద్యా శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించేలా ప్రభుత్వ పాఠశాలలు నడపాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్,కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ తో కలిసి గురువారం విద్యా శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.యూ.డి.ఐ.ఎస్.ఈవివరాల నమోదు, ఏకరూప దుస్తులు,పాఠ్య పుస్తకాల పంపిణీ, అపార్ రిజిస్ట్రేషన్, మధ్యాహ్న భోజనం,బ్యాగ్ లెస్ డే నిర్వహణ,కేజీబీవి, పీఎం శ్రీ పాఠశాలల అభివృద్ధి, తదితర అంశాలపై కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్ గైడ్ లైన్స్ జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తూ నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో పని చేయాలని అన్నారు. పిల్లల భవిష్యత్తు ఉపాధ్యాయులపై ఆధారపడి ఉంటుందని, ఉపాధ్యాయులు శ్రద్ధ పెడితే కార్పొరేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అందించవచ్చని అన్నారు.పీఎంశ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, వివిధ హెడ్ క్రింద నిధులు మంజూరు చేసినప్పటికీ చాలా చోట్ల ప్రభుత్వ పాఠశాలల్లో ఇంకా అపరిశుభ్రత, నిరుపయోగంగా

మిగతా 2 లో...

## ప్రశాంతమైన నగరంగా ఖమ్మం అభివృద్ధి ..



(మొదటి పేజీ తరువాయి... )
తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు, ఖమ్మం 36వ డివిజన్ గాంధీ చౌక్ లో గురువారం 2 కోట్ల 25 లక్షలతో చేపట్టిన స్టార్మ్ వాటర్ డ్రైన్, సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నగరంలో ప్రజలందరూ కలిసికట్టుగా ప్రశాంతంగా బ్రతకాలని గాంధీ చౌక్ వ్యాపారస్తులు ఎన్నికల సమయంలో కోరుకున్నారని,ప్రస్తుతం ప్రశాంతమైన ఖమ్మం నగరం అభివృద్ధి దిశగా పయనిస్తుందని అన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన తల్లి సోనియాగాంధీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను,సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ అమలు చేస్తున్నారని అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని రైతుల శ్రేయస్సుకు, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.రోడ్లు వెడల్పు చేసుకుంటే అభివృద్ధి సాధ్యం అవుతుందని, మన పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకోవాలని,మొక్కలను పెంచి గ్రీనరీ పెంపుకు చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు.ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ఖమ్మం నగరంలో అవసరమైన రోడ్లు, డ్రైన్ల అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. మంత్రి ప్రత్యేక చొరవ వల్ల ఖమ్మం ఖిల్లాకు రోప్ వే మంజూరు అయ్యిందని,ఖానాపురం ఊర చెరువు నుంచి అల్లిపురం వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు జరుగుతున్నాయని అన్నారు.ఖమ్మం నగర ప్రజలు ఆహ్లాదకరంగా గడిపేందుకు వీలుగా వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.155 కోట్లతో మోడల్ మార్కెట్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ప్రజల అంగీకారంతో రోడ్ల విస్తరణ పనులు చేపట్టామని అన్నారు.రైతాంగం బాగుంటే వ్యాపారాలు బాగా జరుగుతాయని అన్నారు.నగర అభివృద్ధి ఆకాంక్షించే మంత్రి తుమ్మలకు ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని మేయర్ తెలిపారు. అనంతరం మర్చెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంత్రిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు,పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రంజిత్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు,కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇనపనూరి మృతికి ఎమ్మెల్యే రాగమయి నివాళి.



**సత్తుపల్లి ఆగస్టు14(ప్రజాజ్యోతి):** పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీకి చెందిన రిటైర్డ్ వార్డెన్ ఇనపనూరి నాగేశ్వరరావు అనారోగ్యంతో గురువారం మృతి చెందినారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి స్వగృహానికి వెళ్లి, ఆయన మృత దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఎందరో నిరుపేద విద్యార్థులకు సహాయ,సహకారాలు అందించారని విచారం వ్యక్తం చేశారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనందబాబు, గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# వరదల్లో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా పటిష్ట చర్యలు

(మొదటి పేజీ తరువాయి... )
ప్రజలకు పరిహారం అందించేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని అన్నారు. వరద సహాయక చర్యల్లో పోలీసు యంత్రాంగం సహకారం పూర్తిస్థాయిలో తీసుకోవాలని అన్నారు. రోడ్ డ్యామేజ్, క్యాజ్ వే ల డ్యామేజ్, విద్యుత్ స్తంభాలు,ట్రాన్స్ఫార్మర్స్ ల డ్యామేజ్ ఉంటే వెంటనే చేపట్టాలన్నారు.వైద్యపరంగా అంటువ్యాధులు ప్రబలకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.అధికారులు,సిబ్బందికి ఎటువంటి సెలవులు ఇవ్వరాదని, సెలవుల్లో ఉన్న వారిని రీకాల్ చేయాలని మంత్రి తెలిపారు.ఉమ్మడి జిల్లాలకు ఒక ప్రిన్సిపల్ కార్యదర్శి స్థాయి అధికారిని నియమించి,పర్యవేక్షణ చేస్తున్నట్లు అన్నారు. ఎక్కడ అనుకోని సంఘటనలు జరిగిన ఎస్డిఆర్ఎఫ్, ఎన్డిఆర్ఎఫ్ బృందాలను ప్రాపర్ గా వినియోగించాలన్నారు. వచ్చే వరద పరిస్థితి ముందుగా తెలుసుకుంటే, నష్ట నివారణ చర్యలు పకడ్బందీగా చేపట్టవచ్చని అన్నారు. ప్రభుత్వం ఎట్టి పరిస్థితి నైనా ఎదుర్కొనడానికి సన్నద్ధంగా ఉందని తెలిపారు. కలెక్టర్ స్థాయిలో పరిష్కరించే సమస్యలు ఉంటే పరిష్కరించాలని, ఆపై ఉన్నతాధికారులకు పంపితే త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని మంత్రి అన్నారు.మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు సంబంధించి ఇప్పటి వరకు సమస్యలు లేవని,ఆకేరు,మున్నేరు,పాలేరు,వైరా,లంకాసాగర్ లు నిలకడగా ఉన్నాయని, ప్రమాదకర స్థితిలో లేవని అన్నారు. పొరుగున ఉన్న మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో వర్షపాతాన్ని బట్టి ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని తెలిపారు. పాఠశాలలకు సెలవులు ప్రకటించామన్నారు. రేపు, ఎల్లుండి వాతావరణ ప్రభావాన్ని బట్టి అప్రమత్తంగా ఉండాలన్నారు.కల్వర్టు లు, క్యాజ్ వేల దగ్గర ప్రజలు దాటకుండా చూడాలని,చెరువులను నిరంతరం పర్యవేక్షణ చేయాలని మంత్రి అన్నారు.సిఎస్ కే.రామకృష్ణారావు మాట్లాడుతూ,వాతావరణ శాఖ సూచన ప్రకారం మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసిందని అన్నారు. మిగిలిన ప్రాంతాలలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపిందని అన్నారు. వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో కలెక్టర్ వద్ద ఉన్న డిజాస్టర్ నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సీఎస్ సూచించారు. వరద అంచనా వేస్తూ, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ప్రాణ నష్టం జరగకుండా అధికారులు పని చేయాలని సిఎస్ ఆదేశాలు జారీ చేశారు.ఉధృతంగా ప్రవహించే వాగులు,చెరువుల సమీపంలో గల రోడ్లు,కల్వర్టు , వంతెనలను మూసి వేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో కొన్ని కాలనీ లలో ఇండ్లకు నీళ్లు వచ్చే అవకాశం ఉందని, అక్కడ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, ప్రజల అవసరమైతేనే బయటకు రావాలని అన్నారు.అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లాలో ఎన్ని రోడ్లు, క్యాజ్ వే లు బ్లాక్ అయినది నివేదిక సమర్పించాలన్నారు. అందరూ మండల అభివృద్ధి అధికారులు,తహసీల్దార్ లు,మునిసిపల్ కమిషనర్లు వారి వద్ద అందుబాటులో ఉన్న వరద సహాయక పరికరాల వివరాలు ఇవ్వాలన్నారు. విద్యుత్ స్తంభాలు,ట్రాన్స్ఫార్మర్స్ డ్యామేజ్,పవర్ కట్ జరిగిన ప్రదేశాల వివరాలు ఇవ్వాలన్నారు.జిల్లాలోని అన్ని చెరువులు సర్ ప్లస్ స్థాయిలో ఉండరాదని, గరిష్టంగా 85 నుండి 90 శాతం నీరు ఉండేలా చూడాలన్నారు. ఎస్డిఆర్ఎఫ్ మరో టీమ్ జిల్లాకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.వర్షాలు పడిన చోట యుద్ధప్రాతిపదికన పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, ఫీవర్ సర్వే ప్రారంభించాలని, పరీక్షలు ర్యాండం గా చేయాలని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య,జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి,ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్,ఎస్ఇ శ్రీనివాసా చారి,ఎం.వెంకటేశ్వర్లు, వెంకట్ రెడ్డి,మిషన్ భగీరథ ఇఇ లు పుష్పాలత, వాణిశ్రీ, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, జిల్లా అగ్నిమాపక,ఎన్డిఆర్ఎఫ్,ఎస్డిఆర్ఎఫ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించేలా ప్రభుత్వ పాఠశాలలు నడపాలి

(మొదటి పేజీ తరువాయి... )
ఉన్న పాత సామాన్లు కనిపిస్తున్నాయని అన్నారు.పాఠశాలలకు చేరిన రెండవ జత ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ పూర్తి చేయాలని, ఆ వివరాలను ఆన్ లైన్ లో అప్ డేట్ చేయాలని కలెక్టర్ ఎం.ఐ.ఎస్. కో–ఆర్డినేటర్ లను కలెక్టర్ ఆదేశించారు.ఏక రూప దుస్తుల పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తున్న ఎంఈఓ లకు మెమో జారీ చేయాలని అన్నారు.వారం రోజులలో నోట్ బుక్స్, వర్క్ బుక్స్, పాఠ్య పుస్తకాల, ఏక రూప దుస్తుల పంపిణీ పూర్తి చేయడంతో పాటు వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని, సాంకేతిక సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా హాజరు నమోదు చేయాలని, పాఠశాలలకు విద్యార్థులు గైర్హాజరైతే రెగ్యులర్ ఫాలో అప్ ఉండాలని అన్నారు. పాఠశాలలకు పిల్లలు సరిగ్గా హాజరు కాకపోతే సిలబస్ సకాలంలో పూర్తి కావడానికి ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. పాఠశాలలకు విద్యార్థుల హాజరు 90 శాతం పైగా ఉండాలని అన్నారు.జిల్లాలో కొంతమంది విద్యార్థులు ఎఫ్.ఆర్.ఎస్. లో రిజిస్టర్ కాలేదని,వీరి రిజిస్ట్రేషన్ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఉపాధ్యాయుల హాజరు పక్కాగా పర్యవేక్షించాలని, అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు అయ్యే ఉపాధ్యాయుల జాబితా అందించాలని కలెక్టర్ హెడ్ మాస్టర్ లకు సూచించారు.యూ.డి.ఐ.ఎస్.ఈ. పోర్టల్ లో పాఠశాలకు సంబంధించిన వివరాలు వంద శాతం అప్ డేట్ చేయాలని అన్నారు. పోర్టల్ లో త్రాగునీటి సరఫరా లేని పాఠశాలల వివరాల ప్రకారం క్రాస్ చెక్ చేసి 10 రోజుల్లో వివరాలు అందించాలని అన్నారు.పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన టాయిలెట్స్ ఉన్నాయో లేదో పరిశీలించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలలకు విద్యుత్ సరఫరా లేదని పోర్టల్ లో నమోదయిందని, ఆ వివరాలు క్రాస్ చెక్ చేయాలని అన్నారు.జిల్లాలో గుడిసెల్లో ఉంటున్న ప్రభుత్వ పాఠశాలలు, శిధిలావస్థలో ఉన్న పాఠశాలల స్థానంలో కంటైనర్ పాఠశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అపార్ నెంబర్ జనరేట్ చేయాలని,ఆధార్ కార్డు లేని పిల్లలకు మండల కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రైవేట్ పాఠశాలల్లోని విద్యార్థులకు కూడా తప్పనిసరిగా అపార్ జనరేట్ కావాలని, దీనికి సంబంధించి ప్రైవేట్ పాఠశాలలకు గైడ్లైన్స్ జారీ చేయాలనీ కలెక్టర్ విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. ప్రాథమిక పాఠశాలలో ఏఐ ల్యాబ్స్ పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని,అవసరమైతే అదనపు కంప్యూటర్లను ప్రొక్యూర్ చేసి అందిస్తామని అన్నారు.ఖమ్మం జిల్లాలో 56 వేలకు పైగా విద్యార్థుల ఎన్ రోల్ మెంట్ ఉన్న 236 పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీల భర్తీ పూర్తి స్థాయిలో జరిగేలా చూడాలని అన్నారు. జీరో ఎన్ రోల్ మెంట్ ఉన్న పాఠశాలలోని స్టాఫ్ ను జిల్లాలో అవసరం ఉన్న పాఠశాలలకు బదిలీ చేయాలని అన్నారు.పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.నిరుపయోగంగా ఉన్న పాత ఫర్నిచర్, ల్యాబ్ సామాగ్రినీ పూర్తి స్థాయిలో తొలగించాలని అన్నారు. స్థానిక సంస్థల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పిచ్చిమొక్కలు తొలగించాలని అన్నారు. పాఠశాలలో రెగ్యులర్ గా శ్రమదానం నిర్వహించాలని అన్నారు.పీఎం శ్రీ నిధులను పాఠశాలలు సమర్థవంతంగా వాడుకోవాలని అన్నారు. ఈ నిధులతో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పన, క్రీడలు ఆడేందుకు సామాగ్రి ప్రొక్యూర్మెంట్ మొదలగు అవసరాలకు వినియోగించాలని అన్నారు. పక్కా ప్రణాళికతో పిఎం శ్రీ నిధులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో మెరిట్ విద్యార్థులను ఎంపిక చేసి ఇస్రో స్టేషన్ పరిశీలనకు టూర్ పంపే విధానం ప్లానింగ్ చేయాలని అన్నారు. విద్యార్థుల ఎంపికకు పాటించాల్సిన పద్ధతి పై గైడ్ లైన్స్ తయారు చేయాలని అన్నారు. విద్య అనేది తరగతి గదులలోనే కాకుండా మొక్కలు పెంపకం, అనర్గళంగా మాట్లాడటం,డిబేట్ లలో పాల్గొనడం, క్రీడలు ఆడటం, పాటలు పాడటం వంటి అనేక రకాలుగా ఉంటుందని అన్నారు.ఖమ్మం జిల్లాలో ఇకనుంచి ప్రతి నెల 4వ శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే గా నిర్వహించాలని,ఆ రోజు స్పోర్ట్స్,డిబేట్, పాటలు పాడటం, మొక్కల పెంపకం, మాక్ అసెంబ్లీ పిల్లలతో ఏర్పాటు చేయడం, పిల్లలు సరదాగా గడిపేలా ప్లానింగ్ చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి నాగపద్మజ,ఎం.ఈ.ఓ.లు, సి.ఆర్.పి.లు,ఎం.ఐ.ఎస్. కో ఆర్డినేటర్ లు,ఏఎంఓ.,సిఎంఓ.,ప్లానింగ్ కోఆర్డినేటర్ లు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆన్ లైన్ ర్యాండమైజేషన్ ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- కంప్యూటర్ ర్యాండ మైజేషన్ ద్వారా పార దర్శకంగా 40 ఇండ్ల కేటాయింపు పూర్తి
- పింజర మడుగు, ముచ్చర్ల ప్రాంతాల్లోని లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్యూటర్ ర్యాండ మైజేషన్ ద్వారా అలాట్ చేసిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక లబ్ధిదారులకు ఆన్ లైన్ ర్యాండ మైజేషన్ ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పారదర్శకంగా కేటాయిం చామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురి శెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గురువా రం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి కామేపల్లి మండలం పింజరమడుగు, ముచ్చర్ల ప్రాంతాల్లోని లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్యూటర్ ర్యాం డమైజేషన్ ద్వారా అలాట్ చేసారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పింజరమడు గు,ముచ్చర్ల ప్రాంతాల్లో నిర్మించి చా లా రోజులుగా పెండింగ్ ఉన్న 40 డబు ల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా అలాట్ చేయ డం జరిగిందని అన్నారు. నేడు జరిగిన అలాట్ మెంట్ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా అలాట్ చేసిన ఇండ్ల పట్టాలను త్వరలో స్థానిక ఎమ్మెల్యే, మంత్రుల చేతుల మీదుగా పంపిణీ చేస్తామని అన్నారు.పింజరమడుగు గ్రామంలో నిర్మించిన 20 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను, ముచ్చర్ల గ్రామంలో నిర్మిం చిన 20 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు గతంలోనే లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేశామని అన్నారు.ప్రస్తుతం ఎంపిక చేసిన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు జరుగుతుందని,ఏ లబ్ధిదారుడికి ఏ నెంబర్ ఇండ్లు కేటా యించాలనే అంశం పూర్తి పారదర్శ కంగా ఎటువంటి పైరవీలు లేకుండా ఆన్ లైన్ ద్వారా కేటాయించామని అన్నారు.ఈ సమావేశంలో కామేపల్లి తహసీల్దార్ సుధాకర్,పింజరమడుగు, ముచ్చర్ల డబుల్ బెడ్ రూం లబ్ధిదారు లు, సంబంధిత అధికారులు, తదితరు లు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

- ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ



**తిరుమలాయపాలెం, ఆగస్టు 14, ప్రజా జ్యోతి :** రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నా యని వాతావరణ శాఖ హెచ్చరిక చేసింది. గత మూడు రోజులుగా బారి వర్షాలు కురు స్తున్నాయి.ఈ నేపథ్యంలో మండల ప్రజలం దరూ జాగ్రత్తగా ఉండాలని, అవసరమైతే తప్ప ఎవరు బయటకు రావద్దని పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివ రామకృష్ణ ప్రజలను కోరారు. రాబోయే మూడు రోజులు భారీ వర్షాలు, వరదలు వచ్చే అవకాశం ఉంది. వర్షాల దృష్ట్యా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని, నీటి ప్రవాహం ఉన్న రోడ్లు దాటవద్దని, నీటిలోకి దిగవద్దని, చేపల వేటకు వెళ్ళవద్దని శివరామకృష్ణ కోరారు. అత్యవసర సమయాల్లో 100కు ఫోన్ చేసి పోలీసు సేవలు పొందాల న్నారు. ముఖ్యంగా ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని, విద్యుత్ స్తంభాలను ముట్టుకోవద్దని, ఇంట్లో తడిసిన గోడలను తాకోవొద్దని కోరారు. శిధిలావస్థలో సిద్ధంగా ఉన్న నివాసాలలో ఉండకూడదనీ ఒక ప్రకటనలో శివరామకృష్ణ మండల ప్రజలను కోరారు.

## కడుపునొప్పి తాళలేక వివాహిత ఆత్మహత్య



**తిరుమలాయపాలెం, ఆగస్టు 14, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండ లం ఎర్ర గడ్డ గ్రామపంచాయితీ పరిధిలోని గోపాల పురం గ్రామానికి చెందిన కోసూరి త్రివేణి భర్త పేరు మదార్, వయస్సు 30 సంవత్సరా లు, కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నా రు. ఆమెకు పెళ్ళై ఇద్దరు సంతానం కలరు. ఆమె గత రెండు సంవత్సరాల నుండి విపరీతమైన కడుపు నొప్పితో బాధప డుతున్నది. ఎంతకు కడుపు నొప్పి తగ్గకపోవడంతో బాధను తట్టుకోలేక, మానసికంగా వేదన చెందుతూ, తీవ్ర మనస్తాపంతో గురువారం సాయంత్రం సుమారు 4 గంటలకు ఇంట్లో ఎవరు లేని సమయంలో తన ఇంట్లో చీరతో ఉరి వేసుకొని వుండగా ఇంటి పక్కన ఉన్న గడ్డికోప్పుల సుజాత, ధర్మయ్య లు చూసి ఆమెను కిందకు దించి చూడగా అప్పటికే చనిపోయివున్నదని, త్రివేణి భర్త మదార్ కు తన తల్లి అయిన పొట్లపల్లి రాధమ్మకు తెలియపరచగా ఆమె వచ్చి చూసిన తర్వాత పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు చేయడం జరిగింది. పొట్లపల్లి రాధమ్మ ఇచిన పిర్యాదు మేరకు ఎస్సై కూచిపూడి జగదీష్ కేసు నమోదు చేసుకొని, పంచనామా చేసి శవపరీక్ష కొరకు ఖమ్మం ప్రభుత్వా సుపత్రికి తరలించడం జరిగింది.

## 79వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

- స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం దినోత్సవం.
- కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ కొప్పల అశోక్



**తిరుమలాయపాలెం, ఆగస్టు 14, ప్రజా జ్యోతి :** ఆగస్టు 15 స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా తిరుమలాయపాలెం మండల ప్రజలకు స్వాతంత్ర్యం దినో త్సవ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎంపీ పీ కొప్పుల అశోక్. ఈ సందర్భంగా స్వా తంత్ర్యం దినోత్స వం గురించి కొప్పుల అశోక్ మాట ల్లో స్వాతంత్రం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరుల త్యాగాలను మనం ఎల్లప్పుడూ స్మరించుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత దేశ అభివృద్ధికి స్ఫూర్తిదాయక పాత్ర పోషించా లని సూచిస్తూ ఐక్యతతో ముందుకు సాగితేనే శాంతి సామరస్యంతో పాటు దేశ ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు. స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యత్వం ఇవ్వాలని విజ్ఞానం సాంకేతికతలో భారతదేశం ముందంజలో కొనసాగాలని ఆకాంక్షిం చారు. రైతులు కార్మికులు దేశానికి బలమని గుర్తు చేస్తూ గ్రామీణ అభివృద్ధి ద్వారానే నిజమైన స్వతంత్రం ఫలిస్తుందని తెలిపారు. ప్రతి పౌరుడు దేశ ప్రగతి పట్ల దేశభక్తి పట్ల రాజ్యాంగాన్ని గౌరవిస్తూ దేశ ఔన్నత్యాన్ని తమ హృదయాలలో నిప్పుకొని భారత దేశ అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్లేందుకు యువత ముందుకు రావాలని కోరారు తిరుమలాయపాలెం పాలేరు నియోజకవర్గంలో ప్రజలందరికీ హృదయపూర్వక స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో నాస్తిక అధ్యయన తరగతులు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక నాస్తిక సమాజం తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో ఈ నెల 16 న అనగా శనివారం రోజు ఆర్టీవో ఆఫీస్ వెనక ఎన్‌ఎస్పీ క్యాంప్ రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రం ఖమ్మం నందు నాస్తిక అధ్యయన తర గతులను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం కన్వీనర్ చార్వాక సుధాకర్ మాట్లాడుతూ సరైన ఆలోచన కోసం తాత్విక జీవనం కోసం మనుషులు స్వేచ్ఛగా స్వతహాగా ఆలోచించటం నేర్చుకోవాలని అన్నారు. ప్రకృతి సైన్స్ ను సామాజిక సైన్సును తెలుసుకోవడం ద్వారా జీవితంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించు కోవచ్చని అన్నారు. దీనికోసం ఈ అధ్యయన తరగతులు ఎంతగానో ఉపయోగప డతాయని తెలిపి హాజరు కాగలరని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో ఆవుల అశోక్,సిహెచ్ రమేష్ బాబు,విజ్ఞాన దర్శిని సభ్యులు సమతా శ్రీధర్,సత్య నారాయణ,యు హెచ్ ప్రీతమ్ పాల్గొంటారని తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ విజయ నిర్మల శేషగిరి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల 42వ డివిజన్ నిజాంపేట్ లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు సహకారం తో డివిజన్ లో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పొందిన లబ్ధిదారుల ఇండ్ల లకు స్థానిక డివిజన్ కార్పొరేటర్ పాకల పాటి విజయనిర్మల శేషగిరి శంకుస్థాపన చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో వార్డు ఆఫీసర్ హానిష,డివిజన్ ప్రెసిడెంట్ గౌస్ పాషా, పర్వీన్ పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలలో కవిత డిగ్రీ కళాశాల విద్యార్థినికి బహుమతి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఎస్ ఆర్ అండ్ బి జీ ఎన్ అర్ ప్రభుత్వ డిగ్రీ కళా శాలలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాస రచన పోటీలలో కవిత డిగ్రీ కళాశాల బిఎ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని వేల్పు ల లక్ష్మీ శ్రీజ మొదటి బహుమతిని కైవసం చేసుకున్న సందర్భంగా విద్యార్థినిని కళాశాల కరస్పాండెంట్ పారుపల్లి ఉషా కిరణ్ కుమార్ సత్కరించి అభినం దించారు.డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రాధాకృష్ణమూర్తి, పీజీ కళా శాల ప్రిన్సిపల్ పారుపల్లి రోజా రాణి మరియు కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ సిహెచ్.రాజేష్,ఎస్ కే జానీ మియా అధ్యాపకులు విద్యార్థులు సన్మాన కార్యక్రమంలో పాల్గొని లక్ష్మీ శ్రీజ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా కాంగ్రెస్ యువ నాయకుడు రామ్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు




**సత్తుపల్లి ఆగస్టు14(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ యువ నాయకుడు, కొత్తూరు గ్రామానికి చెందిన గొర్లమారి రామ్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో వేడుకలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ మిఠాయిలు పంపిణీ చేసి,ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. యువ నాయకులు కాంగ్రెస్ పార్టీకి అవసరమని, పార్టీ ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందాలంటే యువకులు, యువ నాయకులు అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయం మార్కెట్ చైర్మన్ దోమా ఆనందబాబు, చల్లగుండ్ల నరసింహారావు,గాదె చెన్నారావు, కమల్ పాషా,కొప్పుల నరేందర్ రెడ్డి,టోపీ శ్రీను, మందపాటి రవీందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు,అభిమానులు ఉన్నారు.

## ముందస్తుగా త్రివేణిలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**సత్తుపల్లి ఆగస్టు14(ప్రజా జ్యోతి ):** స్థానిక గుడిపాడు రోడ్డు లో గల త్రివేణి పాఠశాలలో గురువారం నాడు ముందుగా కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా చిన్నారులు గోపిక, శ్రీకృష్ణులు వేషధారణలతో కోలాట నృత్యాలతో చూపరులను ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రాంగణం మంతా పండుగ వాతావారణంతో అందాల బృంధావనంలో కళకళలాడింది. విద్యార్థులతో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సరిత పండుగ గురించి విదార్థులకు తన సందేశంలో పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ, ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా విద్యార్థులలో భక్తిప్రపత్తులు వేలుగొందుతాయనితెలిపారు. విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల సిబ్బందికి ముందుగా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సరిత, వైస్ ప్రిన్సిపల్ పద్మ, క్యాంపస్ ఇంచార్జ్ వంశి , హై స్కూల్ ఇన్ చార్జి పవన్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సీ.ఆర్.ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ విద్యార్థిని విద్యార్థులకు,పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## నారాయణ స్కూల్ లో ఘనంగా కృష్ణ జన్మాష్టమి వేడుకలు







**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** నారాయణ స్కూల్ లో కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఎంతో భక్తిశ్రద్ధలతో , ఆహ్లాదభరితంగా నిర్వహించారు.వివిధ తరగతుల విద్యార్థులు శ్రీకృష్ణుడు ,రాధ ,గోపికల వేషధారణతో కార్యక్రమం రంగుల హరివిలాసంగా మారింది .భజనలతో ప్రారంభమైన వేడుకల్లో విద్యార్థులు మఖన్ చోర్ , రాసలీల వంటి శ్రీకృష్ణుని బాల్య ఘట్టాలను నృత్య నాటికల రూపంలో ఆవిష్కరించారు.ప్రధాన ఆకర్షణగా నిలిచింది ఉరియడీ (దహీ హండి) పోటీ ఇందులో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మిఠాయిలతో నిండిన కుండను పగలగొట్టారు . ఈ కార్యక్రమానికి ఏజీఎం రామ్‌కీ ప్రధాన అతిథిగా హాజరయ్యారు . ప్రత్యేక అతిథులుగా ఆర్ ఐ క్రాంతి,కోఆర్డినేటర్స్ ప్రవీణ్ ,వినోద , నీలిమ పాల్గొన్నారు.అలాగే ఏ ఓ నరసింహరావు , వైస్ ప్రిన్సిపల్స్ రామ్య , సంధ్య హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు .ప్రిన్సిపాల్ నల్లపాటి రేఖ మాట్లాడుతూ శ్రీకృష్ణుడి జీవితం మనకు ప్రేమ , ధర్మం , ఐక్యత అనే విలువలను నేర్పుతుందని వివరించారు . విద్యార్థుల ప్రతిభను అభినందించి , ఈ వేడుక విజయవంతం కావడానికి శ్రమించిన ఉపాధ్యాయులు,తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు . వేడుకల అనంతరం ప్రసాదం పంపిణీ జరిపి , పాఠశాల ప్రాంగణం ఆనందోత్సాహాలతో నిండిపోయింది.

## రాబోయే 72 గంటలలో భారీ వర్షాలు
# మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **కూసుమంచి ఎస్ ఐ. నాగరాజు**



**పాలేరు ఆర్సీ ఆగస్టు14 ప్రజా జ్యోతి** రాబోయే రెండు మూడు రోజుల భారీ వర్ష సూచన దృశ్య ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కింది సూచనలు ప్రతి ఒక్కరూ పాటించాలని కూసుమంచి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆఫీసర్ నాగరాజు గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రజల భద్రత దృశ్య 24 గంటలు అధికారులు, మా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ప్రకటనలో తెలిపారు. ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పొంగి పొర్లనున్న వాగులు, వంకలు వద్దకు వెళ్లవద్దు. జలాశయాలు, చెరువులు, కుంటలు చూడడానికి వెళ్లకూడదు ప్రమాదానికి గురయ్యే అవకాశముంది. కావున అట్టి ప్రదేశాలకు ప్రజలు ఎవరు కూడా వెళ్లకూడదు.వ్యవసాయ పనుల నిమిత్తం పొలాలకు వెళ్లే రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పొలాల్లో పడిపోయిన విద్యుత్తు తీగలతో ప్రమాదం కలిగే అవకాశం ఉన్నందున రైతులు చాలా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. పురాతన కట్టడాలు లేదా పురాతనమైన ఇండ్లు పురాతనమైన గోడలు ఉన్నట్లయితే వర్షతాకిడికి నాని కింద పడే అవకాశాలు ఉన్నాయి కావున ప్రజలు అప్రమత్తంగా ఉండవలెను.ఎక్కడైనా వరద ఉధృతి తలెత్తిన సందర్భంలో మన పోలీసు సిబ్బంది, అధికారులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టి ప్రాణ నష్టం లేకుండా చూడాలని అధికారులకు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.రెవెన్యూ ,వ్యవసాయం ,గ్రామీణాభివృద్ధి , పశుసంవర్ధక , ప్రజా రవాణా, నీటిపారుదల వంటి అన్ని విభాగాలతో సరైన సమన్వయం చేసుకోవాలి అని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అత్యవసర సమయంలో డయల్ 100( లేదా )పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్:+91 87126 59133( లేదా ) సంబంధిత పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని సూచించారు.

## ప్రజలకు ధ్రువపత్రాల సంరక్షణకు జిప్ ఫైల్స్ పంపిణీ

- **మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య**






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల భద్రతా చర్యలలో భాగంగా, ముఖ్యమైన వ్యక్తిగత,కుటుంబ సంబంధిత డాక్యుమెంట్లు, సర్టిఫికెట్లు వర్షపు నీరు లేదా వరద నీటితో తడవకుండా, చెడిపోకుండా భద్రపరచుకునే విధంగా ప్రత్యేక జిప్ కవర్స్‌ను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది సమన్వయంతో అమలు చేశారు.ప్రజలకు జిప్ కవర్స్ వినియోగం,వాటిని ఎలా సరిగ్గా ఉపయోగించుకోవాలి,డాక్యుమెంట్లు భద్రపరచడంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు అందించారు.మున్సిపల్ కమిషన ర్ ఈ సందర్భంలో మాట్లాడుతూ,ప్రజల ఆస్తి, ప్రాణ భద్రత మాత్రమే కాదు, విలువైన డాక్యుమెంట్ల రక్షణ కూడా ఎంతో ముఖ్యమైన అంశం.వర్షాకాలంలో లేదా వరద పరిస్థితుల్లో ఈ జిప్ కవర్స్ ఎంతో ఉపయోగపడతాయి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత వార్డ్ అధికారులు, సిబ్బంది,వాలంటీర్లు చురుకుగా పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తుంబూరు దయాకర్ రెడ్డి

**పాలేరు ఆర్సీ ఆగస్టు14 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండలంలోని హత్య తండా నివాసులు బాదావత్ వీరన్న నీల కుమారుడి రిసెప్షన్ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జొన్నలగడ్డ రవికుమార్ ,కూసుమంచి మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, మండల కాంగ్రెస్ నాయకులు మాదాసు ఉపేందర్ రావు, మోదుగు వీరభద్రం, చాట్ల పరుశురాం, కొండ మైపాల్, గుండా దామోదర్ రెడ్డి ,చెన్నా మోహన్ ,బాదావత్ నరేష్ భారీ వీరభద్రం, జనార్దన్ గౌడ్, మల్లికార్జున్ గౌడ్ బానోతు రవి, కందునూరి కందునూరి లక్ష్మీనారాయణ ,ఏడుకొండలు, గుగులోతు లచ్చు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపాలిటీ కమిషనర్



**కల్లూరు ఆగస్టు 14 ప్రజా జ్యోతి :** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని లోకవరం గ్రామంలో మున్సిపాలిటీ సిబ్బంది బ్రహ్మారెడ్డి తనయుడు వివాహ వేడుకలో కల్లూరు మున్సిపాలిటీ కమిషనర్ సంపత్ కుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపాలిటీ మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరరావు, లోకవరం గ్రామ మాజీ సర్పంచ్ కళ్యాణపు కొండల రావు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి రామారావు జన్మదిన వేడుకలు




**కల్లూరు ఆగస్టు 14 ప్రజా జ్యోతి :** కల్లూరు మండలం స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి రామారావు ఘనంగా జన్మదిన వేడుకలు జరిగాయి. స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు, వాలంటీర్ల, ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు ప్రభుత్వ హాస్పిటల్ లో నిర్వహించారు. ఫౌండేషన్ సభ్యులు వాలంటీర్లు స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి రామారావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా స్వయంగా వర్క రామారావు ప్రభుత్వ హాస్పిటల్ పేషెంట్లకు వృద్ధులకు బ్రెడ్డు మరియు ఫ్రూట్స్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవ్యకాంత్, స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు వాలంటీర్లు ఉబ్బన నాగరాజు, దామల వరప్రసాద్,ఉబ్బన బాబురావు, జల్లి రామకృష్ణ ఉబ్బన వేణు బాబు, వేము దినకర్, గంపల శీను, చింతలపూడి కృష్ణ,దాసు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షా బావ పరిస్థితుల దృశ్య మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎస్సై కూచిపూడి జగదీష్



**తిరుమలాయపాలెం, ఆగస్టు 14, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలంలోని రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మరో మూడు రోజులపాటు భారీ వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ చెబుతుందనీ ఎస్సై కూచిపూడి జగదీష్ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మరో మూడు రోజులపాటు భారీ వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ చెబుతుందనీ ఎస్సై జగదీష్ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. అత్యవసరం ఉంటే తప్పా వర్షాల సమయంలో రైతులు, ప్రజలు బయ టికి రాకుండా జాగ్రత్తలు పాటించా లని సూచించారు. ముఖ్యం గా పాఠశాలలకు వెళ్లే పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. రైతులు కరెంటు బావుల దగ్గరికి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటిం చాలని, వరద నీరు వెళ్లే నాలాలు, మ్యాన్ హోల్స్ సమీపంలోకి వెళ్లకుం డా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడే ప్రమాదాలు గతంలో చూశామని, కావున ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్త లు తప్పనిసరిగా తీసుకోవాలని సూ చించారు. వర్షాలు, వరదల వల్ల సహా యక చర్యలు చేపట్టేందుకు అన్నిటి కన్నా ముఖ్యంగా ఎవరికివారు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసరమైతే, ఏదైనా సంఘటన జరిగితే 100 నంబర్ గానీ స్థానిక పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని కోరారు.

## లింగారంతండాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన అధికారులు



**పాలేరు ఆర్సీ ఆగస్టు14 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండలం లింగారంతండాలో నూతనంగా నిర్మాణం చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లను గృహనిర్మాణ శాఖ ఏఈ రవి, పంచాయతీ కార్యదర్శి జంగాల అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోతు రవి నాయక్ పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేస్తున్నారా లేదా కొలతలు వేసి పరిశీలించారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఏఈ రవి కుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని, పూర్తి చేస్తున్న లబ్ధిదారులకు విడతల వారీగా నిధులు జమ చేయడం జరుగుతుందన్నారు.

## కూసుమంచి సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని సందర్శించిన తుంబూరు దయాకర్ రెడ్డి



**పాలేరు ఆర్సీ ఆగస్టు14 ప్రజా జ్యోతి:** మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి గురువారం కూసుమంచి సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని సందర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రిజిస్ట్రేషన్ ఎలా జరుగుతున్నాయి సబ్ రిజిస్ట్రార్ ను అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని రిజిస్ట్రేషన్లు అవుతున్నాయి, ప్రజలు ఏవిధంగా స్పందిస్తున్నారో దయాకర్ రెడ్డి సబ్ రిజిస్ట్రార్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన స్థానికులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నాగరాజు , కాంగ్రెస్ పార్టీ నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, జూకూరి గోపాలరావు, మాదాసు ఉపేందర్, చాట్ల పరుశురాం, చెన్నా మోహన్, బారీ వీరభద్రం, అర్వపల్లి జనార్ధన్, గుండా దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.

## జీళ్ళచెరువులో ముమ్మరంగా పారిశుధ్య పనులు





**పాలేరు ఆర్సీ ఆగస్టు 14 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేష్ ఆధ్వర్యంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు జరుగుతున్నాయి. గత నాలుగు రోజులుగా విరామం లేకుండా వస్తున్న వర్షాలకు గ్రామంలోని అన్ని వీధుల్లో మురుగు నీరు నిల్వ ఉండగా వాటిని తొలగిస్తున్నారు. నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేశారు. దోమల నిర్మూలనకు చర్యలు తీసుకున్నారు. డ్రైనేజీలను శుభ్రం చేస్తున్నారు. నిల్వ ఉన్న నీటిని తొలగిస్తున్నారు. ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉంటే వాటిని పరిశీలించి నీటిని తొలగిస్తున్నారు. స్థలం ఓనర్లను పిలిపించి నీటినీ తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, అయితగాని నాగేశ్వరరావు, సిబ్బంది రమేష్, గోపి, వెంకన్న, నాగయ్య పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- కూసుమంచి మండల ఎంపీడీవో రామచంద్రరావు



**పాలేరు ఆర్సీ ఆగస్టు14 ప్రజా జ్యోతి:** మరో రెండు రోజులు అత్యంత భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న తరుణంలో మండల పరిధిలో ప్రజలు అప్రమతంగా ఉండాలని కూసుమంచి మండల ఎంపీడీవో రామచంద్రరావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అత్యవసరమైతేనే తప్ప ప్రయాణాలు చేయాలని, వాగులు వంకల్లో నీటి ప్రవాహాలు దాటవద్దని లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, సూచించారు.

## పాలకుర్తి మృతికి ఎమ్మెల్యే రాగమయి పరామర్శ



**సత్తుపల్లి ఆగస్టు14(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని కిష్టారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పాలకుర్తి నాగేశ్వరరావు ఇటీవల ఓ ప్రమాదంలో మృతి చెందినారు. గురువారం ఆయన దిశదినకర్మ కావడంతో సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి స్వగృహానికి వెళ్లి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఓదార్పునిచ్చారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో నరుకుల్ల అప్పారావు, దండు యోహాను, ఉడతనేని అప్పారావు, పానేం ఈశ్వర్ కాంగ్రెస్ నాయకులు, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## నూతన వధూవరులకు మట్టా ఆశీర్వాదం



**సత్తుపల్లి ఆగస్టు14(ప్రజా జ్యోతి):** పట్టణంలోని సిద్ధారం రోడ్ లో గల లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో పోలిశెట్టి వారి నూతన వధూవరులు నందిని, సాయికుమార్ వివాహం గురువారం చేసుకున్నారు. ఈ వివాహ వేడుకలకు రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై వధూవరులను ఆశీర్వదించినారు. నిండు నూరేళ్లు, పిల్లాపాపలతో చల్లగా ఉండాలని దీవించారు. ఆయన వెంట వ్యవసాయ శాఖ మార్కెట్ చైర్మన్ దోమా ఆనందబాబు, గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి, యూనిస్, తదితరులు ఉన్నారు.

## మహానుభావుల త్యాగదనులు పోరాట ఫలితమే స్వతంత్రం

- స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తీగల



**సత్తుపల్లి ఆగస్టు14 (ప్రజా జ్యోతి):** ఎందరో మహానుభావులు , త్యాగదనులు పోరాట ఫలితమే స్వాతంత్రం అని , సత్తుపల్లి ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగులకు 79వ స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలియజే శారు. బ్రిటిష్ వారి పరిపాలన నుంచి విముక్తి పొందడానికి నిర్వహించిన జాతీ య ఉద్యమంలో ఎందరో మహానుభావులు , త్యాగదనులు పోరాటాలు చేశార ని గుర్తు చేశారు. దేశ విముక్తి కోసం చేసిన పోరాటం ప్రపంచంలోనే అపూర్వమైనదని , దీర్ఘ కాలంగా సాగిన పోరాటంలో ఎంతోమంది స్ఫూర్తి ప్రదా తలు ఆసువులు బాసారని , వారి త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతం త్రం అని పేర్కొన్నారు. భారతదేశ సార్వ భౌమత్వనీ సమగ్రతను కాపాడుకోవ డం మన బాధ్యతగా భావించాలని , స్వాతంత్రం కోసం పోరాడిన త్యాగదనుల కు నివాళు లు అర్పిస్తూ గర్వంగా తివర్ణ పథకానికి సెల్యూట్ చేద్దామని పిలుపునిచ్చారు.